## పాత రుణాలు చెల్లించి కొత్తరుణాలు తీసుకోవాలి



రైతులకు స్టేట్ బ్యాంకుపై అవగాహన కల్పిస్తున్న ఫీల్డ్ఆఫీసర్ మల్లేశం

పరిగి, జూన్ 9 : రైతులకు వివిధ రకాల సేవలను స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచ్ అందిస్తున్నదని పరిగి స్టేట్ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ మల్లేశం అన్నారు. సోమవారం పరిగి మండల పరిధిలోని రాఘవాపూర్ గ్రామంలో రైతులకు స్టేట్ బ్యాంకు సేవలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు స్టేట్ బ్యాంకు ద్వారా చాలా రకాల సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే తక్కువ వడ్డీ పడుతుందన్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో రెన్యూవల్ చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా రైతులకు వివిధ రకాలుగా సేవలు తమ బ్యాంకు అందిస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీపీటీఎస్ మిత్ర, రాఘవాపూర్ మాజీ సర్పంచ్ జగన్, బ్యాంకు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి వైద్య పరీక్షలు



కొడంగల్, జూన్ 9: స్థానిక మున్సిపల్ సిబ్బందికి వైద్య సిబ్బంది ప్రత్యేక శిబిరం ద్వారా సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్ వంటి పరీక్షలు చేసి మందులు అందించారు. కార్యక్రమంలో అంగడి రైచూర్ వైద్యాధికారిణి డా.బుష్రా ఫాతిమా, వైద్యులు డా.అమృత. డా.మహేందర్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, హెల్త్ అసిస్టెంట్ మధుసూదన్ రెడ్డి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం చేస్తున్న ఎంఈవో హరిలాల్

బొంరాస్ పేట, జూన్ 9 : పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమాన్ని విద్యాధికారి హరిలాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొంరాస్ పేట ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజేష్ రెడ్డి తో పాటు గ్రామ పెద్దలు,తలిదండ్రులు,వివిధ ఉపాధ్యాయ సంఘాల ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024–25 పదవ తరగతి ఫలితాల్లో బొంరాస్ పేట ఉన్నత పాఠశాలకు జిల్లాలోనే 2వ స్థానం దక్కేలా విద్యార్థులను తీర్చి దిద్దడం గర్వంగా ఉందని అందుకు ప్రణాళిక బద్దంగా తోడ్పాటు నందించిన ఎంఈఓ హరిలాల్ తో పాటు ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అన్ని వసతులతో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ప్రవేశాలకు సైతం ప్రతి ఒక్కరూ తోడ్పాటు నందించాలని కళాశాల ప్రిన్సిపాల్ విజ్ఞప్తి చేశారు.మండల స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన మండల టాపర్‌లకు ముఖ్య అతిథి తో పాటు గ్రామ పెద్దలు వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు సన్మానించారు.ఈ కార్యక్రమంలో దుద్యాల విద్యాధికారి విజయరామారావు, నర్సింహులుగౌడ్, రాంరెడ్డి,వెంకట్ రాములు గౌడ్, విజయ్ వర్ధన్, జయ కృష్ణ, ఉపాధ్యాయులు బాకారం మల్లయ్య,చంద్ర శేఖర్,రవీందర్ గౌడ్, వెంకటయ్య, అనిల్ కుమార్, గోపాల్, భవానీ, శ్రీదేవి, విజయలక్ష్మి, శివరాజ్, కాశప్ప ఉన్నారు.

## పాఠశాలలకు విద్యార్థుల దుస్తులు అందజేత




పీరంపల్లి పాఠశాలకు యూనీఫామ్స్ అందజేస్తున్న పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీలత

కులకచర్ల, జూన్ 9 : పాఠశాలలకు దుస్తులు అందజేస్తున్నామని కులకచర్ల మండల మహిళా సమాఖ్య కోశాధికారి, పీరంపల్లి ప్రాథమిక పాఠశాల కమిటీ చైర్మన్ చితకాయల శ్రీలత తెలిపారు. సోమవారం మండల పరిధిలోని కామునిపల్లి గ్రామంలో టైలర్ల ద్వారా కుట్టించి విద్యార్థుల యూనీఫామ్స్‌ను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశించిన మేరకు కులకచర్ల మండలంలోని అన్ని పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు పాఠశాలల పునఃప్రారంభానికి ముందుగానే దుస్తులను అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు రెండు జతల బట్టలు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి తమ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పార్వతి, అరుణ, వీవోఏ మొగులయ్య, నాయకుడు జంగయ్య పాల్గొన్నారు.

## కబ్జాల నుంచి శ్మశాన వాటికను కాపాడాలి



బొంరాస్‌పేట, జూన్ 9: మండల పరిధిలోని ఏర్పుమల్ల గ్రామంలో ముదిరాజ్ శ్మశాన వాటికను కబ్జాల నుంచి కాపాడాలని ముదిరాజులు పంచాయతీ కార్యదర్శి రమేశ్ రాథోడ్ ను కోరారు. గతంలో మూడు ఎకరాలలో ఉన్న స్మశాన వాటిక కొందరు ప్లాట్లు ఏర్పాటు చేసుకోని ఇండ్లు నిర్మించుకోవడంతో కబ్జాకు గురైందన్నారు. రోజురోజుకు శ్మశాన వాటిక కుదించుకుపోతుందని ప్రభుత్వ సర్వేయర్ తో సర్వే నిర్వహించి హద్దులను గుర్తించి స్మశాన వాటికను పరిరక్షించాలని ముదిరాజులు కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు రాములు, నర్సింహులు,అంజిలయ్య, వెంకటయ్య, గోపాల్ పాల్గొన్నారు.

పంట మార్పిడితోపాటు మేలైన విత్తనాల వాడకంతోనే ..

# అధిక దిగుబడులు



రైతులకు సూచనలు చేస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

దోమ, జూన్ 9 : అధిక దిగుబడులకు పంట మార్పిడితోపాటు మేలైన విత్తనాలను ఉపయోగించాలని శాస్త్రవేత్తలు డాక్టర్ సుధారాణి శేఖర్ అన్నారు. దోమ మండల పరిధిలో దాదాపూర్ రైతు వేదికలో సోమవారం వ్యవసాయ పరిశోధన కేంద్రం తాండూరు ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడి ప్రకృతిని భూమిని కాపాడాలన్నారు. పంటలకు సిఫారసు చేసిన మోతాదుకు మించి ఎరువులు వాడరాదని సూచించారు. పంటలపై పిచికారీ చేసే పురుగుమందుల ప్రభావం వల్ల రైతులకు మేలు చేసే వానపాములు మిత్ర పురుగులు చనిపోయి భూమి సారాన్ని కోల్పోతుందని తెలిపారు. రైతులు యూరియా వాడకాన్ని ఎక్కువ చేస్తున్నారని సాధ్యమైనంతవరకు తగ్గించే ప్రయత్నం చేయాలన్నారు. విత్తనాలు గానీ ఎరువులు గానీ కొనుగోలు చేసినప్పుడు రసీదులను తప్పనిసరిగా తీసుకోవాలి అట్టి రసీదులను భద్రపరిచి అవి పని చేయనప్పుడు నష్టపరిహారం పొందవచ్చని రైతులకు సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ యాదవ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శాంతకుమార్, సీనియర్ నాయకుడు రాఘవేందరరెడ్డి పరిగి ఏడిఏ లక్ష్మి కుమారి దోమ మండల ఏవో ప్రభాకర్ రావు ఏఈఓ లు చెన్నయ్య, బాబ్యా నాయక్ శ్రవణ్ కుమార్ సంతోష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.


## నీటి కొరత తీరింది..

తాండూరు రూరల్, జూన్ 9 : తాండూరు మండలం, సంకిరెడ్డిపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా ఏర్పడిన నీటి కొరత తీరింది. సోమవారం గ్రామంలో నూతనంగా బోరు వేశారు. కావాలి జగదీష్ కు చెందిన పొలంలో 250 ఫీట్ల వరకు బోరు వేయడం జరిగింది. బోర్ లో నీరు పుష్కలంగా రావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. కొన్ని రోజులుగా వాటర్ ట్యాంక్ ద్వారా గ్రామస్తులకు నీటి సరఫరా జరిగింది. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్, నాయకులు మంచినీటిని అందించడంలో కృషి చేశారు.

## మహిళ ఆత్మహత్య

బంట్వారం, జూన్ 9 : మండల కేంద్రానికి చెందిన కిష్టాపురం బాలమ్మ (45) మనస్థాపానికి గురై ఆదివారం రాత్రి గ్రామంలోని వ్యవసాయ బావిలో పడి ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఎస్సై విమల తెలిపారు. సోమవారం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలి



మొక్కలు నాటుతున్న మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, ఏఎంసీ చైర్మన్ పరుశురాంరెడ్డి

పరిగి, జూన్ 9: పరిగి మున్సిపాల్‌లో నిర్వహిస్తున్న వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పరిగి మున్సిపల్ కమీషనర్ వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పరుశురాంరెడ్డి అన్నారు. సోమవారం పరిగి పట్టణంలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వంద రోజుల వనమహోత్సవం ప్రణాళికలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. మొక్కలు నాటడం వలన వనసంపద పెరిగి వర్షాలు సమృద్ధిగా పడతాయని అన్నారు. కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో పరిగి మాజీ సర్పంచ్ సిద్దాంతి పార్థసారధి, నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి



ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పిస్తున్న చౌడాపూర్ మండల పంచాయతీ కార్యదర్శులు

కులకచర్ల, జూన్ 9: పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు సోమవారం చౌడాపూర్ మండల ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు. పంచాయతీలకు సంబంధించి బ్రిజిలో పెండింగ్‌లో ఉన్న చెక్కులను క్లియర్ చేయాలని, పంచాయతీల్లో నిధులు లేక చెక్కులు జనరేట్ చెయ్యని పెండింగ్ బిల్లుల వివరాలను సేకరించి వీటికి అనుగుణంగా వెంటనే పంచాయతీలకు నిధులు మంజూరు చేయాలని తెలిపారు. గ్రామ పంచాయతీల నిర్వహణలో భాగంగా ట్రాక్టర్ డిజీల్ ఖర్చులకు, తాగునీటి నిర్వహణ, వీధిదీపాల నిర్వహణ, ఇతర పారిశుధ్యనిర్వహణ ఖర్చులకు కొనుగోలు కొరకు ప్రతి నెల గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నాలుగు సంవత్సరాల విధినిర్వహణ కాలాన్ని సర్వీస్‌గా పరిగణిస్తూ ప్రొబేషన్ డిక్లేర్ చేయాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులకు సంబంధించిన పలుడిమాండ్లతో కూడి వినతిపత్రాన్ని ఎంపీడీవో సోమలింగంకు సమర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సూపరింటెండెంట్ రమేశ్, పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అవకతవకలు జరగకుండా చూడాలి

నవాబుపేట, జూన్ 9: మండల కేంద్రంలోని వివిధ గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అవకతవకలు జరగకుండా చూడాలని సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఎంపీడీవోకు బీఅర్ఎస్ మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగానే ఈ విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఉన్న ప్రతి పేదవారికి కూడా న్యాయం జరిగేలా చూడాలని ఎంపీడీవోను కోరారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రచార కార్యదర్శి ఆసిరెడ్డి గారి వెంకట్ రెడ్డి, యూత్ వైస్ ప్రెసిడెంట్ బసిరెడ్డి గారి విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం

మర్పల్లి, జూన్ 9 : మండల కేంద్రంలో సోమవారం రోడ్డు వెడల్పు పనులను మండల నాయకుడు గూడెం రాములు యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్, నాయకులు రాచన్న, జాఫర్, శ్రీనివాస్‌గుప్తా, విజయ్ కుమార్, ఆగమయ్య, శేఖర్, రంగారెడ్డి, నరసింహ రెడ్డి, వెంకటరామిరెడ్డి, విష్ణువర్ధన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఊపందుకున్న బడిబాట



పరిగి: మిట్టకోడూరులో ఇంటింటికీ తిరుగుతూ..




వికారాబాద్ నియోజకవర్గం బంట్వారంలో..

పరిగి, జూన్ 9: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని మిట్టకోడూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండీ ఉస్మాన్‌అలీఖాన్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ విద్యార్థుల తల్లి దండ్రులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం పరిగి మండల పరిధిలోని మిట్టకోడూరు ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్ర మంలో భాగంగా ఇంటింటికి తిరిగి విద్యార్థులను పాఠశాలకు పంపిం చాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రబుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియంతో కూడిన విద్యను అందించడం జరుగుతుందని, రెండు జతల బట్టలు, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్, నోటు పుస్తకాలు, ప్రతి రోజు నాణ్యమైన భోజనం అందిస్తున్న ట్లు తెలిపారు. విద్యార్థులను ప్రైవేటుకు బదులుగా ప్రభుత్వ పాఠశా లలో చేర్పించాలని కోరారు.


**బొంరాస్‌పేట:** దుద్యాల మండల పరిధిలోని అల్లికాన్ పల్లిలో ఉపాధ్యా యులు బడిబాట నిర్వహించారు. ప్రభుత్వ బడులలో అన్ని సౌకర్యా లను ప్రభుత్వమే కల్పిస్తుందన్నారు.ఉదయం పూట అల్పాహారం మధ్యాహ్నం సమయంలో మధ్యాహ్న భోజనం ప్రతి విద్యార్థికి అవసరమగు రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్త కాలు, నోటుబుక్కులు ఉచితంగా అందిస్తుందన్నారు. విశాలమైనటువంటి తరగతి గదులు, క్రీడా మైదానాలను ఉంటాయని అన్నారు.అన్ని రంగాలలో ప్రతి విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడేటటువంటి వ్యవస్థ మన ప్రభుత్వ విద్యా వ్యవస్థ అన్నారు.ప్రభుత్వ బడులలో బోధించే ఉపా ధ్యాయులందరూ కూడా నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారు. ప్రజలందరూ ప్రభుత్వ బడు లకే తమ పిల్లలను పంపించాలని తద్వా రా పిల్లలు యొక్క బంగారు భవిష్యత్తుకు పునాదులు ప్రభుత్వ బడు లలోనే సాధ్యమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుద్యాల ఉపాధ్యా యులు అన్నారు.

**కులకచర్ల:** మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామంలో కులకచర్ల మార్కెట్ కమిటి చైర్మన్ బీఎస్ ఆంజనేయులు ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీశ్‌కుమార్, ఉపాధ్యాయులతో కలిసి ఆయన ఇంటింటికి తిరిగి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు.ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**బంట్వారం:** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను వంద శాతం నమోదు చేయాలని ఎంఈఓ చంద్రప్ప పేర్కొన్నారు. సోమవారం బడిబాటలో భాగంగా కోట్‌పల్లి మండల పరిధిలోని జిన్నారం రాంపూర్ అన్న సాగర్ బుగ్గపూర్ తదితర గ్రామాల్లో పర్యటించి విద్యార్థుల తల్లిదం డ్రులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామస్తులు, పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అందరు సమిష్టిగా కృషిచేసి గ్రామంలో ఉన్న విద్యార్థులందరినీ ప్రభు త్వ పాఠశాలలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వ బడుల్లోని నాణ్యమైన విద్య అందుతుందని అంతేకాక విద్యార్థులకు కావలసిన పుస్తకాలు నోట్ పుస్తకాలు దుస్తులు మధ్యాహ్న భోజనం ల్యాబ్ సదుపాయం డిజిటల్ తరగతులను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులు మెరు గైన విద్యను నాణ్యమైన విద్యను పొందే అవకాశం ఉందని చెప్పారు

**పరిగి:** ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పరిగి ప్రభుత్వ జూనియర్ కళా శాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం పరిగి మండల పరిధిలోని రాజాపూర్, మిట్టకోడూరు, గ్రామాల్లో పర్యటించి ఇటీవల 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు.

## బ్యాంక్ అధికారుల తీరుపై ఆగ్రహం



బంట్వారం, జూన్ 9: మండల పరిధిలోని తొర్మామిడి గ్రామంలోని యూనియన్ బ్యాంక్ అధికారులు సమయపాలన పాటించకపోవడంతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని వినియోగదారులు మహిపాల్‌రెడ్డి, నర్సింహులు తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మధ్యాహ్నం సమయంలో బ్యాంకుకు తాళం వేసి వినియోగదారులను బయటకు పంపి భోజనాలకు ఉపక్రమించారు. దీంతో బ్యాంకు లావాదేవీలు చేసుకోవడానికి వచ్చిన తాము గంటల తరబడి బయట వేచి ఉండాలా అంటూ ప్రశ్నిస్తున్నారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి మూడు గంటల వరకు తాళం వేయడంతో వినియోగ దారు లంతా రోడ్డుపైనే నిలబడాల్సి వచ్చింది. బ్యాంక్ అధికారులు వినియోదారుల పట్ల ఇలా వ్యవహరించడం సరికాదని బ్యాంకులో కూర్చోవడానికి ఉన్నా, కూర్చోనివ్వకుండా బయటికి పంపి వేయడం ఎంతవరకు సబబు అని వారు ప్రశ్నిస్తు న్నారు. దీనిపై బ్యాంక్ పై స్థాయి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు




కొడంగల్: ఇందనూర్‌గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ విజయ్‌కుమార్

కొడంగల్, జూన్ 9: భూ సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకొని భూ సమస్యను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ విజయకుమార్ సూచించారు. సోమవారం మండలంలోని కస్తూర్‌పల్లి, ఇందనూర్ గ్రామాల్లో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ రైతులు తిరిగే ఆవశ్యకత లేకుండా గ్రామాల్లోనే గ్రామ సభలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ తోపాటు తహసీల్దార్ ఇందనూర్ గ్రామ మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి బాల రంగాచారి పాల్గొన్నారు.

**నవాబుపేట:** మండల పరిధిలో సోమవారం జరిగిన సదస్సులో మీనెపల్లి గ్రామంలో 47 పూలపల్లి గ్రామంలో 34 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ బుచ్చయ్య తెలిపారు.

వికారాబాద్: భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించినట్లు వికారాబాద్ మండల తహసీల్దార్ లక్ష్మీ నారాయణ అన్నారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోని గొట్టిముక్కల గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ఈ రెవెన్యూ సదస్సులో గ్రామంలోని ప్రజల నుంచి రెవెన్యూ సమస్యలతో కూడిన దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నరేశ్, మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

కులకచర్ల: భూభారతి రెవెన్యూ సదస్సులో భూములకు సంబంధించిన దరఖాస్తులు చేసుకోవాలని కులకచర్ల తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి అన్నారు. సోమవారం కులక చర్ల మండల పరిధిలోని అంతారం గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న భూముల సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టం ప్రకారం భూములకు సంబంధించిన సమస్యలు అధికారులు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో వివిధ రకాలుగా ఉన్న భూసమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ ఆంజనేయులు, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, నాయకులు జలీల్, అంజిలయ్యగౌడ్, డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HONOURABLE XVI ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT :: AT SAHADNAGAR**
**O.S. No. 266 of 2024**

Between:
Smt. Madiraju Ranganayaki ...Plaintiff
And
1. M. Anand Kumar and others ...Defendants
To

28. Polepally Srinivas Goud, S/o Venkataiah Goud, Aged about 52 years, Occ: Business, R/o H.No. 1-89, Appareddyguda Village, Shabad Mandal, R.R. District.509 216.
44. B. Rajender Reddy, S/o B. Narayan Reddy, Aged about 57 years, Occ: Business, R/o H. No. 1-21, Prabath Nagar, Chaitanyapuri Colony, Hyd
48. K. Laxminarayana, S/o Papaiah, Aged about 61 years, Occ: Business, R/o H. No. 3-35, Old Badepally, Jadcherla Mandal, Mahbubnagar District.
54. K. Upender Reddy s/o Narayan Reddy, Age: 60, Occupation: Business, Resident of Nidamanooru, Nalgonda District.
73. Smt. Mohammed Saleem Quresh S/o. Mohammed Hussain Qureshi, Aged about 47 years, Occ: Business, R/o. H.No.19-2-137/A/101, to 106/A, ITI Colony, Ramnasthapura, Chandulala baradari, Bahadurpura, Hyderabad – 500 064.
100. Radha Kishan Agarwal S/o. Satyanarayan Agarwal, Aged about 70 years, Occ: Business, R/o Plot No. 14 & 15, Laxminarayan Colony, P.G. Road, Secunderabad 500 003.
101. M/s. Sheetal Shipping & Metal Processors Limited Rep by its Director, Registered office at 1-8-15/18, Minister Road, Ranigunj, Secunderabad 500 003
112. Nagulapally Kummari Bhagya, D/o Rajaiah, Aged about 39 years, Occ: Household,R/o Uppuguda, Hyderabad
114. Nagulapally Kummari Anjamma, D/o Venkataiah, Aged about 50 years, Occ: Household, R/o Repalle, Balangar Mandal,Mahabubnagar District.
115. Nagulapally Kummari Anasuya, D/o Venkataiah, Aged about 43 years, Occ: Household, R/o Sardarnagar, Shabad Mandal,R.R. District. 509216.
153. Koguru Yadagiri Goud S/o. K. Narsimhulu goud, Aged about 44 years, Occ: Govt. Service, H.No.2-17, Kakuluru, Shabad Mandal, R.R. District. 509216.
170. Kanche Sailu S/o. Venkaiah, Aged about 58 years, occ: Agriculture, R/o. Kavvaguda, Shamshabad, Ranga Reddy District.
203. M/s. Edelweiss Asset Reconstruction Company Limited, Situated at Edelweiss House, CST Road, Kalina, Mumbai 400 098.
237. Jarpula Govindu, S/o Gopal, Aged about 35 years, Occ: Agriculture, R/o H. No. 9-99, Palmkole Village, Samshabad Mandal, R.R. District.
254. K. Krishna Reddy, S/o Lachi Reddy, Aged about 49 years, Occ: Agriculture, R/o H. No. 1-32, Rayapally, Balanagar Mandal, Mahabubnagar District.
259. M. Venkat Ram Reddy, S/o Yadi Reddy, Aged about 47 years, Occ: Teacher, R/o Jadcherla, Mahabubnagar District.
265. Mancheryal Sai Krishna, S/o Jangaiah, Aged about 58 years, Occ: Agriculture, R/o Veeranapally Village, Balanagar Mandal,R.R. Dist.
275. G. Vijay Kumar, S/o Narayana, Aged about 53 years, Occ: Agriculture, R/o H. No. 2-53, Khanapur, Balanagar Mandal, Mahbubnagar District.
282. Moggu Kuruva Yellamma, W/o Ramaiah, Aged about 78 years, Occ: Agriculture, R/o Farooqnagar V & M, R.R. District. 509 216.
301. Gopal Agarwal, S/o Late Ram Kishan Agarwal, Aged about 58 years, Occ: Business, R/o H. No. 22-6-1076, Yakutpura, Hyderabad.
302. Konda Sudarshan Goud, S/o K. Narayana Goud. Aged about 54 years, Occ: Agriculture, R/o. H.No.1-10, Ooatpally Village, Samshabad Mandal, R.R. District.
329. Tulasamma, W/o Narsi Reddy, D/o M. Venkat Reddy, Aged about 74 years, Occ: Housewife, Raikal Village, Farooqnagar, Ranga Reddy District.
343. Naveed Dastagir, S/o M.A. Aziz, Aged about 45 years, Occ: Business, R/o H. No. 224 B Class, New Mallepally, Hyderabad. 500 001.
353. Yellaiah Gnaneswar, S/o K. Ramulu, Aged about 39 years, Occ: Agricultuer, R/o Nizampet, Mediaplly Taluq, R.R. District.509216.
354. Yellaiah Visweswar, S/o K. Ramulu, Aged about 35 years, Occ: Agricultuer, R/o Nizampet, Mediapally Taluq, R.R. District.
362. R. Shashanka, S/o Late Krishnaiah, Aged about 38 years, Occ: Business, R/o H. No. 3-1, Lingareddyguda Village, Farooqnagar Mandal, Mahbubnagar District.
378. The Joint Collector, Office of Joint Collector, for Ranga Reddy District, Lakdikapool, Hyderabad.

Please take notice that the plaintiff filed the above suit for partition of suit properties. The above shall appear before the above Honourable Court on 30-06-2025 for your appearance either in person or through your counsel at 10.30 AM otherwise the matter will be decided in your absence.

// BY ORDER OF THE COURT//
**(P. SRINIVAS KUMAR)**
Counsel for Plaintiff.
Cell: 9849805264